## గ్రామ సీమలు.

(-1వ పేజీ తరువాయి)

### నాయుడుపేట అవమానం.

కాంగ్రెసుకాా అవమానకరమైన రత్తులకు లొంగుట

గత 28 తేది నాయుడు పేటలో కాంగ్రెసు కార్యదర్శి యువజనసభ గంగాధరం గారి అధ్యక్షతన జరిగింది. సభ జరుపుకొనుటకు అనుమతివ్వమని కలెక్టరును కోరగా గాంధీగారిని తప్ప యితర నాయకుల విడుదల కోరకూడదని, అంతేగాక పత్రికా వార్తలకుకూడ సి. ఐ. డి. వారిని రానివ్వవలెనని, రా॥ 8 గం॥ల లోపల సభ పూర్తి చేయ్యాలని మొదలైన షరతులలో అనుమతి యిచ్చారట. ఆ షరత్తులకు లోబడి యువకులు తమ యువజనసభ జరిపారు. ఈ తతంగంవింటే జాతీయ నాయకుల విడుదలకు ఏకాంతసమ్ముఖంతో మాకేతెలుస్తుంది. —రాఘవాచారి.

*

### ఉలవపాడువార్షికోత్సవపు సంగతి.

ఆంధ్రభాషాపుస్తక భాండాగార వార్షికోత్సవం శ్రీ వాయని నరసింహారావు నాయుడుగారి అధ్యక్షతక్రింద ఫిబ్రవరి 20, 21 తేదులలో అత్యంత వైభవంగా జరిగెను.

—గోపాలకృష్ణయ్య.

*

### రామాపురిపు పూజ.

5 తేది ఉగాదినాడు అత్యంత వైభవంగా జరిగెను. అన్నదానము, గురుపూజ, హరికథ, సభ ఉపన్యాసాలు చక్కగాజరిగెను.

—కోరబత్తిన చిన్నయ్య.

*

### కోవూరు రు 116 ల సత్కారం.

కోటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవముల సందర్భమున పేదలకు సమారాధనేకాదు, పెద్దల వల్ల సభలు ఉపన్యాసాలుకూడా సాగాయి.

ఈసందర్భమున నెల్లూరు సంస్కృతపాఠశాలకు రు 116 లు, జటావల్లభుల పురుషోత్తమశర్మగారి ఆర్యజ్ఞాన ప్రచారానికి అర్థమూలపదనాధులైన శ్రీ అయ్యత్త సుబ్రహ్మణ్యశర్మగారు తమ ఒక్కతండ్రి జ్ఞాపకార్థము సమర్పించి చరితార్థులైరి. —ఓ. వి.

*

### సూళూరుపేట సానుభూతి

కాళంగి వేణుగోపాలుశెట్టిగారు మార్చి 13 తేది చనిపోయినందుకు మా విచారాన్ని తెలుపుతున్నాము.

### ఎవరయా?

కాళిచూడు నీపై సుద్ద జల్లిచేస్తానన్నాడట, ఎవరయా ఆ ఆరోకిత ఉద్యోగి?

—పౌరుడు.


## గూడూరు వార్తలు

20 తేదిన మైకా మిత్రమండలివారు జరిపిన చెడుగుడు పందెముల ఫైనల్సులో 'కాంటినెంటల్ A' వారు గెలుపొందారు.

### చెడుగుడులో కాంగ్రెసుకా పక్షపాతం.

గూడూరుడివిజన కాంగ్రెసుకా యువజన సంఘంవారు చెడుగుడు పందెములు జరిపారు. కామ్యాల్ అను ప్లేయర్ ఎంతపెద్దగా కూతకూసినా, యింకా పెద్దగా కూయాలనంటు, ఒక బ్రాకెట్ కామ్యాల్ ను 'గెట్ ఔట్' అనటం యిదంతా - ముకా పక్షపాతం అనిపించింది ప్రేక్షకులకు.

పాయింటు తారుమారు ఫలితంగా, మ్యాలు టీము వాకవుట్ చేయబోతే - ఓడిపోయినట్లు ప్రకటింపుతాం' అని కామెంట్ గర్జించటం,




### శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానము - కాళహస్తి.

నెల్లూరు జిల్లా, కావలి తాలూకా, అన్నవరం గ్రామకాపురస్థులు శ్రీ పంచాగ్నుల కామయ్యగారు 20 సంవత్సరములుగా శ్రీ కాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవ సమయములందు ప్రతి సంవత్సరము దివాంజిగారి తోటలో విరివిగా బ్రాహ్మణ సంతర్పణ జరుపుచున్నారు. యీసంవత్సరము గవర్నమెంటువారు 144 సెక్షన్ క్రింద తిరునాళ్ల నిలుపుదల చేసినారు. అయినను మామూలుమేరకు మహాశివరాత్రిరోజునకు 3 రోజులు వచ్చినవారికి లేదనకుండా సంతర్పణ జరిగినది. ఈ సంవత్సరము పనూలైన బియ్యంలో ఖర్చు అయినదిపోను మిగిలిన 8 మూటలు మదాసిను పళ్లు 456 గలవి యీదేవాలయ కైంకర్యములకు ధర్మముగా ఇచ్చినారు. వారికి సదా కృతజ్ఞులము, వారుచేయు ధర్మకార్యములకు ఎల్లప్పుడు ఆందులుసహాయము చేసి సత్కరించవలయునని ప్రార్థిస్తున్నాము.

కాళహస్తి, 5.4.43 } ఇట్లు, పొంకా పట్టాభిరామిరెడ్డి, ట్రస్టీ

విద్యార్థులు పిక్నిక్, పిక్నిక్ అని కేకవేయటం ఒక కాంగ్రెసుకాపిరుడు విద్యార్థితో యుద్ధానికి దిగి ముఖంమీద దెబ్బకొట్టటంతో కలభాజరిగింది.

ఇదంతా వాస్తవకార్యక్రమమా? —ఓ. వి.




ఇంప్రూవ్డు
లీవర్ స్పెసిఫిక్

బిడ్డల కడుపులో బిళ్లలను (లీవరు - స్ప్లీనులను) యేస్థితిలోనైనా, వాపు యున్నా లేకున్నా, ఒకవారంలో వాపును తగ్గించి ముఖములోనున్న పసిమిని పోగొట్టి 3 నెలల్లో నిశ్శేషంగా మా ఇంప్రూవ్డు లీవరు స్పెసిఫిక్ మందు కుదుర్చునని దృఢముగా చెప్పుచున్నాము. లెక్కలేనిమంది బిడ్డలను మృత్యువునుండి తప్పించినది.

ఆయుర్వేద పరిశోధనౌషధాలయం.
గూడూరు (నెల్లూరు)

రిక్షాలకు—కార్లకు
క్యాన్వాస్ పట్ట

రిక్షాలకు - మోటారు కార్లకు టాపులకు వగైరా ఉపయోగార్థం వాటరుప్రూఫ్ క్యాన్వాసుపట్ట - - - - - మద్రాసు వెలకు మావద్ద దొరకును.

టి. సుబ్బరామిరెడ్డి,
కామాక్షీషనర్ — పాతబస్ స్టాండువద్ద
రంగనాయకులపేట - నెల్లూరు.

యస్. కె. వేలు & సన్సు
(గడియారాలు - కంటిఅద్దాలు)

ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, టేబిల్ మీద ఉంచుకునే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దములు ఫ్రేములు అన్ని మావద్ద దొరుకును.

యస్. కె. వేలు అండ్ సన్సు,
మా అంగడి అచ్చటనుండి Dr. M. K.
కోరాగారి బిల్డింగ్ లోకి మారినది.
ట్రంకురోడ్డు- నెల్లూరు.


Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St., Nellore (S. I.)